ఏది బ్రాండెడ్.. ఏది జనరిక్..?

అధిక ధరలకు జనరిక్ మందుల విక్రయాలు

- రూ.కోట్లల్లో ఔషధ వ్యాపారం
- హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో జోరుగా దందా
- పట్టించుకోని ఏడీలు, డీఐలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 8 వేల వరకు మెడికల్ షాపులు ఉన్నాయి. ఏ మెడికల్ షాపులో చూసినా 80శాతం మేర జనరిక్ మందులే అందుబాటులో ఉన్నాయి. వైద్యులు రోగులకు ఐదారు రకాల బ్రాండెడ్ మందులను రాస్తే.. కొన్ని మెడికల్ షాపుల్లో రెండు, మూడు రకాలు మాత్రమే ఇచ్చి మిగతావి జనరిక్ ఇచ్చేస్తున్నారు. జనరిక్ మందుల్లోనూ బ్రాండెడ్ మందుల మాదిరిగా ఫార్ములా ఒకే రకంగా ఉంటుందని, తక్కువ ధరకు లభించే జనరిక్ మందులను వాడాలని ప్రభుత్వాలు సైతం సూచిస్తున్నాయి. కానీ, కొంతమంది మెడికల్ షాపుల నిర్వాహకులు బ్రాండెడ్ ధరలకే జనరిక్ మందులు అంటగడుతున్నారు.

రోగుల అవసరాలు, వారి పరిస్థితులను కొంతమంది మెడికల్ షాపుల నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి జనరిక్ మందులను అధిక ధరలకు అంటగడుతున్నారన్న ఆరోపణలున్నాయి. బ్రాండెడ్‌కు బదులు జనరిక్ మందులు ఇస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఏది బ్రాండెడ్, ఏది జనరిక్ మందులో జనం తెలుసుకోలేక మెడికల్ షాపుల మాయాజాలంలో పడుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని ఏడీలు, డీఐలు నామమాత్రంగా దాడులు చేస్తున్నారు తప్ప కఠిన చర్యలకు వెనుకాడుతున్నారన్న విమర్శలున్నాయి. 'మెడికల్ షాపుల మాఫియా' వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా రూ.కోట్లల్లో వ్యాపారం సాగుతోంది.

ధరల్లో భారీ వ్యత్యాసం

బ్రాండెడ్ మందులతో పోల్చితే జనరిక్ మందుల ధర తక్కువగా ఉంటుంది. వివిధ రోగాలకు సంబంధించిన మందుల ఫార్ములా ఒక్కటే అయినా బ్రాండెడ్ ధరలు 60-80శాతం మేర ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు అలర్జీ కోసం ఉపయోగించే సిట్రిజన్ ఫార్ములా కలిగిన ఒకా సెట్ ట్యాబెట్ల షీట్ (10 గోళీలకు) బ్రాండెడ్‌లో రూ.20కి అమ్ము తుండగా.. జనరిక్‌లో మాత్రం రూ.5కే విక్రయి స్తున్నారు. విటమిన్ డి-3, క్యాల్షియం ట్యాబ్లెట్లు (15 గోలీ లకు) బాండెడ్ రూ.90కి విక్రయి స్తుండగా, జనరిక్‌లో రూ.20కి అమ్ము తున్నారు. పక్షవాతం వచ్చిన రోగులకు సంబంధించి స్ట్రోసిట్ ఫ్లస్ ట్యాబ్లెట్లు (10)కి జనరిక్‌లో రూ. 280కి లభిస్తుండగా.. మెడికల్ షాపుల్లో రూ. 600కి అమ్ముతున్నారు. కొన్ని షాపుల్లో డిస్కౌంట్ పేరుతో అమ్మకాలను పెంచుకుం టున్నారు.

ఎమ్మార్పీల పేరుతో దగా..

దాదాపు అన్ని మెడికల్ షాపుల్లోనూ జనరిక్ మందుల విక్రయాలు సాగుతున్నాయి. ఒక్కో జనరిక్ స్ట్రిప్‌పై 50శాతం మేర మెడికల్ షాపుల నిర్వాహకులు పర్సంటేజీలు పొందుతున్నారు. అసలు విషయం తెలియని రోగులు జనరిక్ మందులకు ఎమ్మార్పీ ధర చెల్లిస్తూ మోసపోతున్నారు. జీవన్‌ధార జనరిక్ షాపుల్లోనూ మెడికల్ షాపుల మాదిరిగా వివిధ రకాల మందుల ఎమ్మార్పీ ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ అక్కడ దాదాపు 70శాతం మేర తక్కువ ధరకు లభిస్తాయి. ప్రజలకు జనరిక్ షాపులపై అవగాహన లేక మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తూ దోపిడీకి గురవుతున్నారు. పైగా మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసిన మందులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. జనరిక్ మందులపై అవగాహన కల్పించాల్సిన డ్రగ్ కంట్రోల్ ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఆ దిశగా కృషి చేయకపోవడంతో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది.

నామమాత్రపు తనిఖీలు

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని డ్రగ్ కంట్రోల్ ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెడికల్ షాపుల్లో నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జులై నెలలో కోఠి, అంబర్‌పేట, నాంపల్లి, లంగర్‌హౌస్, చార్మినార్, హుమాయున్‌నగర్, ఉప్పల్, గౌలిగూడ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కొన్ని మెడికల్ షాపుల లైసెన్స్‌లను శాశ్వతంగా రద్దు చేయగా, మరికొన్నింటి లైసెన్స్‌లను రెండు, మూడు వారాలపాటు తాత్కాలికంగా రద్దు చేశారు. ఆ తర్వాత అధికారులు అటువైపే చూడకపోవడంతో బిజినెస్ షరా మామూలుగా సాగుతోంది.

ఆయా షాపుల్లో ధరలు ఇలా.. (రూపాయల్లో)

ఔషధం	ఎమ్మార్పీ	జనరిక్ షాపుల్లో..	మెడికల్ షాపుల్లో..	వ్యత్యాసం	ఎందుకు వాడుతారు
1.అమాక్సిక్లైవ్	204.84	110	204.84	94.84	యాంటి బయాటిక్
2.అజిక్స్ (అజిత్రోమైసిన్)	71.63	30	71.63	31.63	యాంటీ బయాటిక్
3.పాంటా ప్రజోల్ 40 ఎం.జి (పాంటప్రజోల్)	143.56	25	143.56	118.6	కడుపులో మంట, అల్సర్
4.జింకోవిటా165	40	165	125		విటమిన్
5.క్యాల్షియం, డీ-3 (సిప్‌కాల్)	86.50	25	86.50	61.50	ఎముకల బలం
6.ఏసీ మిజ్ (ఎసెక్లోఫినాక్, పారాసెటమాల్)	108.90	25	-108.90	83.90	నొప్పులు
7.సిరఫ్, అల్‌కాఫ్	93	40	93	53	దగ్గు
8.టెల్మివాక్ హెచ్ (టెల్మిసార్టాన్, హైడ్రో క్లోరోథయాజిడ్)	119.80	35	119.80	84.80	బీపీ
9.చెస్టోన్ కోల్డ్	46.75	25	46.7	21.75	జలుబు, దగ్గు టాబ్లెట్
10.వోమిని జెల్	231	140	231	91	నొప్పులకు ఆయింట్‌మెంట్

విద్యుత్ పోరాటం చారిత్రాత్మకం..

(మొదటిపేజీ తరువాయి)

విధంగా తమ విధానాలను రూపొందించిం ది. అవి అన్ని తరగతుల ప్రజలకు తీవ్ర నష్టం తీసుకొస్తాయని ప్రజలు గ్రహించారు. తీవ్రంగా ప్రతిఘటించారు. ఆ పోరాటంపై ప్రభుత్వం తీవ్ర నిర్భందాన్ని ప్రయోగించింది. 2000 సంవత్సరం ఆగష్టు 28న నిర్వహించిన ప్రజా ప్రదర్శనపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరి పారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సంస్కర ణల పేరుతో ప్రజలపై భారాలు మోపితే ఖబడ్దార్ అంటూ సాగిన ఆ పోరాటం అంతర్జాతీయంగానే ప్రఖ్యాతిగాంచింది" అని రాఘవులు చెప్పారు. ఆ పోరాటం ఫలితంగానే పాతికేండ్లుగా విద్యుత్ చార్జీలు పెంచటంగానీ, ఆ సంస్థల ప్రయివేటీకర ణకు పాలకులు ధైర్యం చేయలేక పోతున్నారని తెలిపారు. ఇది కమ్యూనిస్టు పార్టీల పోరాట విజయ మని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ బిల్లుతో తిరిగి ప్రమాదం ముంచుకొస్తోందని చెప్పారు. తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ కొన్నాళ్లు బీజేపీ విధానాలను వ్యతి రేకించారు, ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ.. బీజేపీ విధానాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ వైఖరి తీసుకో వటానికి కారణమేంటో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీని అమిత్ షా ఘాటుగా విమర్శిస్తున్నా.. టూజీ, నాజీలంటూ ఒకరినొకరు ఎత్తిపొడుసుకుంటున్నా, బీజేపీ నిర్ణ యాలపై బీఆర్ఎస్ స్పష్టమైన ప్రకటన చేయడం లేదని చెప్పారు. బీజేపీతో దోబూచులా డుతున్న బీఆర్ఎస్, వైసీపీల వల్ల ఆయా రాష్ట్రాల ప్రజలతో పాటు దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిలబడ్డ ప్రభుత్వాలు బీజేపీకి వంత పాడే పార్టీలుగా మారకూడదని హితవు పలికారు. బీజేపీ ని ఓడించడానికి ఇండియా కూటమితో వెళ్లడం కేసీఆర్‌కు నచ్చడం లేదని చెప్పారు. అందుకే వామపక్షాలతో పొత్తు వద్దనుకున్నారా? వామపక్షా లతో సానుకూలంగా ఉంటే బీజేపీకి కోపం వస్తోందనీ తెగదెంపులు చేసుకున్నారా..? దీనికి కేసీఆరే సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు, సీపీఐ(ఎం)కు చాలా విషయాల్లో వైరుధ్యాలున్నా.. బీజేపీని ఓడించడమే కర్తవ్యంగా పెట్టుకున్నామ న్నారు. బీజేపీ బలపడే విధంగా వామపక్షాల పొత్తులుండవని స్పష్టం చేశారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమం మహత్తరమైందన్నారు. ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగానే అప్పటి టీడీపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమలు చేసిందని గుర్తు చేశారు. వామపక్షాల నేతృత్వంలో ఆనాడు జరిగిన విద్యుత్ ఉద్యమానికి విస్తృత ప్రజా మద్దతు లభించిందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అంతకంటే ఉధృతంగా ప్రపంచ బ్యాంకు, పెట్టు బడిదారీ విధానాలను అమలు చేస్తూ, విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం తీసుకువచ్చిందన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసి వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్‌లను బిగించిందనీ, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయి నుంచి ప్రజా ఉద్యమం మొదలైతే మోడీ ప్రభుత్వం తట్టుకోవడం కష్టమన్నారు. విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు.

ఉపాధ్యాయ పోస్టులు మాయం?

(మొదటిపేజీ తరువాయి)

అసిస్టెంట్ కలిపి 9,979 పోస్టులకు త్వరలో పదోన్నతులు కల్పిస్తారు. ఆ లెక్కన చూసినా మిగిలిన 9,064 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. కానీ 6,612 పోస్టులతోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామన్న ప్రకటనపై లక్షలాది అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయ పోస్టులు మాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

పదోన్నతులకు అడ్డంకి ఏంటీ?

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఒకేసారి చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు విద్యాశాఖ షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే బదిలీలకు సంబంధించిన అంశం హైకోర్టు విచారణలో ఉన్నది. అది వాయిదా పడుతూ వస్తున్నది. కానీ ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టేందుకు ఎలాంటి అడ్డంకుల్లేవు. అయినా విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి. 9,979 పోస్టులకు పదోన్నతులు కల్పించాల్సి ఉంటుంది. అందులో 5,870 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు, 2,162 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులకు ఎస్జీటీలకు పదోన్నతులు లభిస్తాయి. అంటే 8,032 ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఇంకోవైపు 1,947 గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పిస్తారు.

అయితే 1,947 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ అవుతాయి. కానీ అందులో 70 శాతం అంటే 1,363 ఉపాధ్యాయ పోస్టులకు ఎస్జీటీలకు పదోన్నతులివ్వాలి. మిగిలిన 30 శాతం అంటే 584 పోస్టులనే నేరుగా భర్తీ చేయాలి. అంటే పదోన్నతుల ద్వారా 8,616 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతాయి. ప్రస్తుతం భర్తీ చేసే 6,612 పోస్టులకు అదనంగా 8,616 పోస్టులు కలుస్తాయి. దీంతో 15,228 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించాలి. కానీ 5,089 ఉపాధ్యాయ, 1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీకి మాత్రమే ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. దీన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు, అభ్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

అటకెక్కిన 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు

రాష్ట్రంలో 26,065 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 18,240 ప్రాథమిక, 3,164 ప్రాథమికోన్నత, 4,661 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అయితే 10 వేల ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేస్తామంటూ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకూ అది అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 4,429 లో ఫేమేల్ లిటరసీ (ఎల్ఎఫ్ఎల్) హెచ్‌ఎం పోస్టులున్నాయి.

ఇంకా 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉన్నా అది అటకెక్కిందని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇంకోవైపు 8,630 భాషా పండితులు, 1,849 పీఈటీలు కలిపి 10,479 మందికి స్కూల్ అసిసెంట్లుగా పదోన్నతులు లభించే అంశం కూడా కోర్టు పరిధిలోనే ఉన్నది. ఏకీకృత సర్వీసు నిబంధనల అంశం సైతం కోర్టులో ఉన్నందున ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్, బీఈడీ లెక్చరర్ వంటి పోస్టులకు పదోన్నతులు లభించడం లేదు.

సీఎం ప్రకటించిన 13 వేల పోస్టులైనా భర్తీ చేయాలి : రామ్మోహన్‌రెడ్డి, డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు

ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ప్రకటించిన విధంగా 13,086 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను వేయాల్సిందే. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నాం. ఆరేండ్లుగా నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కేవలం 5,089 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామనడం సరైంది కాదు. దీంతో అభ్యర్థులంతా ఆందోళనలో ఉన్నారు.

ఏం చేద్దాం...?

(మొదటిపేజీ తరువాయి)

అందడంతో హైదరాబాద్ వెళ్లారు. ఆరోజు సీఎంకు వీలుకాకపోవడంతో ఆదివారం సాయంత్రం భేటీ అయ్యారు. అయితే కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు మాత్రం సమాచారం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొత్తగూడెం నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిగా భావించే వనమా వెంకటేశ్వరరావు పేరు ప్రకటించారని, ఆయనకు టిక్కెట్ రాని పక్షంలో పార్టీ వీడితే 'కారు' ఫలితం తారుమారు అవుతుందనే ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేగా అనర్హత కేసు ఎలాగూ ఉంది కాబట్టి ఒకవేళ కోర్టు వనమాకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే ఆ నెపంతో మరొకరికి టిక్కెట్ కేటాయించవచ్చనే ఎత్తుగడతోనే కేసీఆర్ టిక్కెట్ ఇచ్చారనే చర్చ కూడా వైరల్ అవుతోంది. అదే జరిగితే తన చేతికి మట్టి అంటకుండా వనమాను తప్పించొచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నారనే మాట వినిపిస్తోంది. కానీ వనమా అనుచరులు మాత్రం ఈ భేటీకి సమాచారం లేకపోవడానికి వేరే కారణాన్ని చూపుతున్నారు. నలుగురు అభ్యర్థుల మీటింగ్‌కు రెండురోజుల ముందుగానే వనమా ప్రత్యేకంగా సీఎంను కలిశారని, అందుకే ఈ సమావేశానికి సమాచారం అందలేదని చెబుతున్నారు. నిజానిజాలు ఎలా ఉన్నా వనమా బీఆర్ఎస్ అభ్యర్థిత్వంపై బీఫామ్ వచ్చేంత వరకు నిర్ధారణకు రాలేమన్నది బీఆర్ఎస్‌లోనే కొందరు నేతల మాట.

దళిత - గిరిజనుల్లో వెలుగులు నింపేందుకే చేవెళ్ల డిక్లరేషన్

(మొదటిపేజీ తరువాయి)

14కు 14 సీట్లు గెలిపిస్తే రాష్ట్రంలో 100 సీట్లు గెలిపించే బాధ్యత తమదేనన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, సైలేరియా డయాలిసిస్ పేషంట్లకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మరోసారి హామీనిచ్చారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయడంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5 లక్షల సాయం అందిస్తామని వెల్లడించారు.

కేసీఆర్ ఖేల్ ఖతం - బీఆర్ఎస్ దుఖాన్ బంద్ : రేవంత్ ట్వీట్

యావత్ తెలంగాణ గుండె చప్పుడు ఒక్కటేనని, "కేసీఆర్ ఖేల్ ఖతం - బీఆర్ఎస్ దుఖాన్ బంద్" అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్‌పై కేటీఆర్ విమర్శలు చేసిన నేపథ్యంలోనే మంత్రిని ట్యాగ్ చేస్తూ రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ పోస్ట్ చేశారు. తమ డిక్లరేషన్ దళిత - గిరిజన జీవితాలలో గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్ అని తెలిపారు. దళితుడ్ని సీఎం చేస్తానని. దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని మోసం చేయడం లాంటిది కాదంటూ పరోక్షంగా బీఆర్ఎస్ మోసం చేసిందని గుర్తుచేశారు.

మద్ధతు ధర అడిగిన గిరిజన రైతులకు బేడీలు వేయడం, నేరెళ్ల ఇసుక దోపిడీని ప్రశ్నించిన దళిత, బీసీలపై థర్ డిగ్రీ ప్రయోగించడం, కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన అసైన్డ్ భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ మాఫియాకు అమ్ముకోవడం, దళిత మరియమ్మ లాకప్‌డెత్, ఒక్క మాదిగకు మంత్రి పదవి ఇవ్వకపోవడం, ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం. దళిత బంధు పథకంలో 30 శాతం కమీషన్లు తీసుకోవడం వంటి డిక్లరేషన్ కాదు మాదని స్పష్టం చేశారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సర్వీసులను రెగ్యులర్ చేయాలి

రిజ్వీకి టీయుఎంహెచ్ఇయూ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు సోమవారం టీయుఎంహెచ్ఇయూ గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బలరాం, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ ఫసియొద్దీన్, కె.యాదానాయక్, కోశాధికారి ఎ.కవిత వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీకి వినతిపత్రం సమర్పించారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి ఎంపీహెచ్ఏ (ఎఫ్)లు తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆగస్టు 15 నుంచి సమ్మె చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష నిర్వహించి కాంట్రాక్ట్ ఉద్యోగులకు సర్వీసు వెయిటేజీ ఇస్తామని నిర్ణయించిందని చెప్పారు. దీన్ని కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న 4,115 మంది 2వ ఏఎన్ఎంలు, దాదాపు 700 మంది అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్ఎంలు, 733 మంది ఈసీ ఏఎన్ఎంలు, 47 మంది హెచ్ఆర్ డీ, 20 మంది 104 ఏఎన్ఎంలు, ఆర్‌బీఎస్‌కే ఏఎన్ఎం తదితరులు రాత పరీక్ష విధానానికి అంగీకరించడం లేదని తెలిపారు. రాత పరీక్ష రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ సర్వీసులను యథావిధిగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకుని సమ్మె నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సానుకూలంగా పరిశీలిస్తా...

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నోడల్ ఆఫీసర్‌గా ఉన్నారనీ, ఆయన ద్వారా ప్రతిపాదనలు వస్తే పరిశీలించిన తగిన చర్యలు తీసుకుంటామని రిజ్వీ తెలిపారు. దీంతో యూనియన్ నాయకులు, ఇప్పటికే రెండు సార్లు చర్చించామనీ, మంత్రిని కూడా కలిసినట్టు చెప్పారు. దీంతో రిజ్వీ, వినతిని సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.344, తట్టేపల్లి విలేజ్, పెద్దమ్ముల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, వద్ద గల లెటరైట్ మైన్‌ను **శ్రీ మహ్మద్ ఖాధీర్ హుస్సేన్**చే విస్తీర్ణం 4.05 హెక్టార్లలో మైన్‌ను అభివృద్ధి చేయబడుచున్నది. జిల్లా ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటి (DEIAA) ఆర్డర్ నెం.6271/DEIAA/TS/VKB-6.06/2017 తేది 01.03.2018 చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది.
సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ తెలంగాణ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.
సం/- శ్రీ మహ్మద్ ఖాధీర్ హుస్సేన్

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.330/D, 334/1/2, 335/2, తట్టేపల్లి విలేజ్, పెద్దమ్ముల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, వద్ద గల లెటరైట్ మైన్‌ను **శ్రీ మహ్మద్ హుస్సేన్**చే విస్తీర్ణం 4.067 హెక్టార్లలో మైన్‌ను అభివృద్ధి చేయబడుచున్నది. జిల్లా ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటి (DEIAA) ఆర్డర్ నెం.7744/DEIAA/TS/VKB-07/2016 తేది 08.02.2017 చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది.
సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ తెలంగాణ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.
సం/- శ్రీ మహ్మద్ హుస్సేన్

హైదరాబాద్ వద్ద ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో

కంపెనీస్ (కాంప్రమైసెస్, అరేంజిమెంట్స్& అమాల్గమేషన్) రూల్స్, 2016తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్లు 230& 232 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క ఇతర వర్తించు నియమాల విషయంలో
మరియు
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వారి సదరు వాటాదారులు & రుణధాతలతో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ విషయంలో
సి.ఏ.(సిఏఏ) నం.38/230/హెచ్‌డిబి/2023
ఐఏ(సిఏ)/170/2023 ఆన్ సిఏ(సిఏఏ) నం.38/230/హెచ్‌డిబి/2023

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: యు72300టిజి2005పిటిసి32325
రిజిస్టర్డు ఆఫీసు: 1263/ఎ, పూల్లీ హిల్స్, జూబ్లీ హిల్స్ చెక్ పోస్టు దగ్గర, హైదరాబాద్, టిఎస్-500033 ఇండియా
...దరఖాస్తుదారు కంపెనీ నం.1 /ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: యు72200టిజి2006పిటిసి051001
రిజిస్టర్డు ఆఫీసు: వెల్స్ ఫార్గో సెంటర్, బిల్డింగ్ 1ఎ, దివ్యశ్రీ ఎన్ఎస్ఎల్ సేజ్, సర్వే నం.66/1, రాయిదుర్గ గ్రామం, శేరిలింగంపల్లి, హైదరాబాద్, టిఎస్-500032 ఇండియా.
...దరఖాస్తుదారు కంపెనీ నం.2/ ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

దరఖాస్తుదారైన కంపెనీ నం.1&2 యొక్క ఈక్విటీ వాటాదారుల & దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క అన్‌సెక్యూర్డ్ క్రెడిటర్స్ యొక్క సమావేశపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్ వారి తేది 31.05.2023 నాటి ఉత్తర్వు ద్వారా వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మార్పుచేర్పులతో లేదా లేకుండా ఆమోదించుతూ పరిగణించు నిమిత్తం దరఖాస్తుదారైన కంపెనీ నం.1&2 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క అన్‌సెక్యూర్డ్ రుణధాతలు యొక్క సమావేశం ఇవ్వవలసిందిగా ఆదేశించారు.
తదుపరి, దరఖాస్తుదారైన కంపెనీ నం.1 మరియు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 వారు 28 జులై 2023 నుండి 28 సెప్టెంబర్ 2023 వరకు సమావేశం పొడిగింపు ఆశిస్తు ట్రిబ్యునల్ తో ఐఏ (సిఏ) నం.170/2023 దరఖాస్తును దాఖలుచేశారు.
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి హైదరాబాద్ బెంచ్-2 చేత సిఏ(సిఏఏ) నం.38/230/హెచ్‌డిబ